క్లుప్తంగా

ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటాం



చెక్కులు అందుకున్న వారితో గొంగిడి సునీత

యాదగిరిగుట్ట: ప్రతి బీఆర్‌ఎస్ కార్యకర్త కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత అన్నారు. ఆలేరు నియోజకవర్గంలోని ఐదుగురు బీఆర్‌ఎస్ కార్యకర్తలు వివిధ ప్రమాదాల్లో మృతి చెందగా బాధిత కుటుంబాలకు మాజీ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ఒక్కో కుటుంబానికి రూ.రెండు లక్షల చొప్పున మొత్తం రూ.10 లక్షల చెక్కులను శనివారం అందజేసినట్లు తెలిపారు.

పూలే విగ్రహానికి పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

భువనగిరిటౌన్: రాష్ట్రంలో కులగణన చేపట్టేందుకు అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టడంపై హర్షం వ్యక్తం చేస్తూ శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని పూలే విగ్రహానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర కోఆర్డినేటర్ బెండ శ్రీకాంత్, పట్టణ మాజీ అధ్యక్షుడు బీసుకుంట్ల సత్యనారాయణ, నాయకులు గాజుల కుమార్, ఎండీ మాజహర్, పార్వతి మల్లేశం, యువజన కాంగ్రెస్ నాయకులు ఎడమ ప్రవీణ్, ఎండీ పిషియోద్దీన్, రత్న రాజశేఖర్, సాల్వేరు ఉపేందర్, చల్లా కిషోర్, భాష బోయిన మల్లేష్ యాదవ్, తాడూరి బాలరాజ్, తాడూరి నరసింహ, ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు

చలమల్ల కృష్ణారెడ్డికి కాంగ్రెస్‌లో చోటులేదు

చౌటుప్పల్ : గత అసెంబ్లీ ఎన్నికల్లో చలమల్ల కృష్ణారెడ్డి కాంగ్రెస్‌లో తనకు టికెట్ దక్కలేదన్న అక్కసుతో బీఆర్‌ఎస్ పార్టీకి ఏజెంటుగా వ్యవహరించారని మదర్ డెయిరీ మాజీ చైర్మన్ గంగుల కృష్ణారెడ్డి, డీసీసీబీ మాజీ డైరెక్టర్ పిల్లల మర్రి శ్రీనివాస్ ఆరోపించారు. ఆయనకు కాంగ్రెస్ పార్టీలో చోటులేదని అన్నారు. శనివారం చౌటుప్పల్‌లో వారు మాట్లాడారు.

వైభవంగా శతఘటాభిషేకం

చౌటుప్పల్: పట్టణ కేంద్రంలోని శ్రీశివభక్త మార్కండేయస్వామి దేవాలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం శతఘటాభిషేకం నిర్వహించారు. ఆలయంలో ఏర్పాటు చేసిన అన్న సంతర్పణ కార్యక్రమాన్ని కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు ప్రారంభించారు. ఆలయ ప్రతినిధులు నర్సింహ, భావనాఋషి, వెంకటేశం, సుజాత, రాజు పాల్గొన్నారు.

కూరెళ్లకు సన్మానం



కూరెళ్లను సన్మానిస్తున్న ఆర్డీఓ శేఖర్‌రెడ్డి

రామన్నపేట: పద్మశ్రీ పురస్కారానికి ఎంపికైన డాక్టర్ కూరెళ్ల విఠలాచార్యను చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్‌రెడ్డి సన్మానించారు. శనివారం వెల్లంకిలోని ఆచార్య కూరెళ్ల గ్రంథాలయాన్ని ఆయన సందర్శించారు. ఈనెల 19న గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ రాక సందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ లాల్‌బహదూర్, ప్రత్యేక అధికారి ప్రశాంత్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి యాదయ్య, గ్రంథాలయ చైర్మన్ కూరెళ్ల నర్సింహాచారి, బోగోజు గోవర్ధనాచారి, గ్రంథపాలకుడు తాటిపాముల స్వామి ఉన్నారు.

సెల్‌ఫోన్ అప్పగింత

భువనగిరి క్రైం : మండలంలోని హన్మాపురం గ్రామానికి చెందిన అనురాసి రవీందర్ గత సంవత్సరం నవంబర్ 20న మోటర్‌సైకిల్‌పై భువనగిరి నుంచి హన్మాపురం వెళ్తుండగా మార్గమధ్యలో ఫోన్ పడిపోయింది. రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వగా మొబైల్ వివరాలు సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసి ఐఎంఈఐ నంబర్ ఆధారంగా మొబైల్ ఆచూకీ కనిపెట్టి బాధితుడికి అప్పగించినట్లు రూరల్ ఎస్సై సంతోష్‌కుమార్ తెలిపారు.

సీనియర్ సిటిజన్ గుర్తింపు కార్డుల పంపిణీ

చౌటుప్పల్ : తెలంగాణ స్టేట్ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ (టీఎఎస్‌సీఏ) ఆధ్వర్యంలో శనివారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో సీనియర్ సిటిజన్ గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వెంకటేశం, నర్సింగరావు, వెంకటయ్య, లక్ష్మయ్య, సత్తిరెడ్డి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత

భువనగిరి రూరల్: మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన ఆరెపల్లి రేవతి, బాలకృష్ణల కుమార్తె అన్సిక గుండె జబ్బుతో ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ఈమేరకు సీఎంఆర్‌ఎఫ్ నుంచి మంజూరైన రూ.2 లక్షల 50 వేల ఎల్‌ఓసీని బాధిత కుటుంబానికి శనివారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అందజేశారు.

పనిభారంతో సతమతం

- జిల్లాలో కొందరు వీఆర్‌ఏలకే ఉద్యోగోన్నతి
- మిగిలిన వారికి తప్పని వెట్టిచాకిరీ
- న్యాయం చేయాలని వేడుకోలు



ఆత్మకూరు(ఎం) తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న వీఆర్‌ఏలు

ఆత్మకూరు(ఎం): యాదాద్రి జిల్లాలో కొందరు వీఆర్‌ఏలు ఉద్యోగోన్నతి పొందగా.. మరికొందరు ప్రమోషన్‌కు నోచుకోకుండా అదే పనిలో కొనసాగుతున్నారు. తమతో కలిసి పనిచేసిన వారు తమ కళ్ల ముందే జూనియర్ అసిస్టెంట్‌లుగా, రికార్డు అసిస్టెంట్‌లుగా కొనసాగుతుండటంతో తాము ఏం పాపం చేశామని వాపోతున్నారు. యాదాద్రిభువనగిరి జిల్లాలో 649 మంది వీఆర్‌ఏలు పని చేస్తున్నారు. వీరిలో 500 మందిని గత సంవత్సరం జూలైలో రికార్డు అసిస్టెంట్‌లుగా, జూనియర్ అసిస్టెంట్‌లుగా అర్హతను బట్టి ఉద్యోగోన్నతి కల్పించారు. దీంతో వారు ప్రస్తుతం జిల్లాలోని తహసీల్దార్ కార్యాలయాల్లో గత ఏడు నెలల నుంచి విధులు నిర్వహిస్తున్నారు.

ఉద్యోగోన్నతికి దూరమైన 149 మంది..

500 మంది ఉద్యోగోన్నతి పొందగా.. మిగిలిన 149 మంది వీఆర్‌ఏలుగా విధులు నిర్వహిస్తూ వెట్టి చాకిరీ చేస్తున్నారు. అదనపు పనిభారం మోయాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్సీ ఓట్ల పక్రియ, కార్యాలయం ఆవరణలు శుభ్రం చేయడం, అటెండర్ తరహా పనులు చేయాల్సి వస్తుందని పేర్కొంటున్నారు.

ప్రధాన కారణం..

తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న అటెండర్‌లు తమకు కూడా ఉద్యోగోన్నతి కల్పించాలంటూ కోర్టుకు వెళ్లడంతో పదోన్నతుల ప్రక్రియ ఆగిపోయింది. అప్పటికే ఉద్యోగోన్నతి పొందిన కొందరు వీఆర్‌ఏలకు మాత్రం ఆర్డర్ కాపీలను అందజేయడంతో ప్రస్తుతం పేస్కేల్ పొందుతున్నారు. జిల్లా వ్యాప్తంగా 649 మంది వీఆర్‌ఏలను ఉద్యోగోన్నతిపై వివిధ హోదాల్లో అర్హతను బట్టి నియమించాలని సీసీఎల్‌కు జాబితాను పంపించినప్పటికీ ఇప్పటి వరకు కొందరికి మాత్రమే న్యాయం జరిగింది. ఉద్యోగోన్నతి పొందని వీఆర్‌ఏల సమస్యలను దృష్టిలో పెట్టుకుని తహసీల్దార్ కార్యాలయాల్లో రికార్డు అసిస్టెంట్‌లుగా, జూనియర్ అసిస్టెంట్‌లుగా నియమించాలని వారు కోరుతున్నారు.

ఉద్యోగోన్నతి లభించలేదు



మా తండ్రి పోతిరెడ్డిపల్లి వీఆర్‌ఏగా 35 సంవత్సరాల నుంచి పని చేస్తున్నాడు. 61 సంవత్సరాలు పై బడి ఉండటంతో గత 5 సంవత్సరాల నుంచి వారసత్వ నియామకంతో వీఆర్‌ఏగా నేను పని చేస్తున్నాను. సీసీఎల్‌కు పంపిన ఉద్యోగోన్నతి జాబితాలో నా పేరు కూడా ఉంది. అయినా లభించలేదు. – శ్రీశైలం, పోతిరెడ్డిపల్లి

వారసత్వ నియామకంతో చేస్తున్నా



మా నాన్న మోదు బావిగూడెం వీఆర్‌ఏగా 35 ఏళ్ల నుంచి పని చేస్తున్నాడు. తర్వాత వారసత్వ నియామకంతో అతని స్థానంలో నేను విధులు నిర్వహిస్తున్నాను. డిగ్రీ పూర్తి చేశాను. గ్రామంలో వీఆర్‌ఏగా అన్ని పనులు చేస్తున్నాను. ఇంత వరకూ ఉద్యోగోన్నతి పొందలేదు. – సరిత, కప్రాయపల్లి

ఉద్యోగోన్నతులు కల్పించాలి



మాతో వీఆర్‌ఏలుగా విధులు నిర్వహించిన వారికి జూనియర్ అసిస్టెంట్‌లుగా, రికార్డు అసిస్టెంట్‌లుగా ఉద్యోగోన్నతి కల్పించారు. వారితో పాటు మాకు కల్పించాల్సి ఉంది. మా వరకు వచ్చే సరికి ఉద్యోగోన్నతులు ఆపివేశారు. ఉద్యోగోన్నతి జాబితాలో మా పేర్లు కూడా ఉన్నాయి. మాకు న్యాయం చేయాలి. – రమేష్, సింగారం

క్రీడలతో విద్యార్థుల ప్రతిభ వెలికితీయొచ్చు

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



అనంతారంలో బొడ్రాయికి పూజలు చేస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

గుండాల: గ్రామీణ క్రీడలతో విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయొచ్చని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం గుండాల మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థి ఈరసరపు యాదగిరి గౌడ్ ఆర్థిక సహకారంతో నిర్వహిస్తున్న మోత్కూరు పాత తాలూకా స్థాయి గ్రామీణ క్రీడలను ఆయన ప్రారంభించారు. అనంతరం బీర్ల ఐలయ్య మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసంతోపాటు క్రమశిక్షణ అలవడుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తానని, మౌలిక వసతులకు ప్రభుత్వం అందించే నిధులతో పాటు వ్యక్తిగతంగా సహాయ, సహకారాలు అందిస్తానని చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, ఎంపీపీ తాండ్ర అమరావతి, తహసీల్దార్ జలకుమారి, ఎంపీడీఓ దేవిక, పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం, నాయకులు ద్యాప కృష్ణారెడ్డి, కోలుకొండ యాదగిరి, ఇమ్మడి దశరథ గుప్తా, మండల కోఆప్షన్ మెంబర్ ఎండీ షర్ఫోద్దీన్, ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, పీఈటీలు అట్ల నర్సిరెడ్డి, అమర్, మహేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని అనంతారం గ్రామంలో నిర్వహిస్తున్న బొడ్రాయి పండుగలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్రంలోని వడ్డెర కాలనీలో ఇటీవల నిర్మించిన సీసీ రోడ్డును ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ప్రారంభించారు.

కనుల పండువగా పార్వతీ, పరమేశ్వరుల కల్యాణం

భూదాన్‌పోచంపల్లి: పట్టణ కేంద్రంలోని శ్రీమార్కండేశ్వరస్వామి దేవాలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం శ్రీపార్వతీ, పరమేశ్వరుల కల్యాణాన్ని కనులపండువగా నిర్వహించారు. ఉత్సవమూర్తులకు పట్టువస్త్రాలను ధరింపజేసి, మంగళవాయిద్యాలు, మంత్రోచ్ఛరణలతో వేదపండితులు వేడుక జరిపించారు. అదేవిధంగా ఉదయం శ్రీ శివపంచాయతన యజ్ఞం, రుద్రాభిషేకం, అష్టోత్తర శత నామావళి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మిశ్రీనివాస్, దేవాలయ కమిటీ చైర్మన్ బడుగు చండీశ్వేర్, ఉపాధ్యక్షుడు భోగ చంద్రశేఖర్, కార్యదర్శి రుద్ర బాలరాజు, కోశాధికారి రాజారమేశ్, ధర్మకర్తలు భారత బాలరత్నం, మంగళపల్లి రమేశ్, పాలాది యాదగిరి, సీత కృష్ణ, బోనగిరి యాదగిరి, భోగ సిద్ధిరాములు, గోలి యాదగిరి, గుండు బాల్‌నర్సింహ, కర్నాటి భార్గవి, ఎలగందుల రాజ్యలక్ష్మి, సీత వరమ్మ, పట్నం పారిజాత పాల్గొన్నారు.

యాత్రను విజయవంతం చేయాలి



తుర్కపల్లిలో మాట్లాడుతున్న రచ్చ శ్రీనివాస్

ఆత్మకూరు(ఎం): బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టనున్న విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దాసరి మల్లేశం కోరారు. శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. యాత్ర ఈ నెల 20న 17లోక్‌సభ నియోజక వర్గాల్లో ప్రారంభం కానుందని తెలిపారు. బీజేపీ మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి నాతి భిక్షపతి, నాయకులు బండారు సత్యనారాయణ, ఎడ్ల అనితాసత్తిరెడ్డి, బండి ఉప్పలయ్య, మద్దెల బాలనర్సయ్య, బబ్బురి శివలింగం, గాడిపెల్లి ఉదయ్‌కుమార్, మజ్జిగ నరేష్, గుర్రం చైతన్య పాల్గొన్నారు.

తుర్కపల్లిలో..

తుర్కపల్లి: భువనగిరిలో 20 తేదీన, యాదగిరిగుట్టలో 21న ప్రారంభంకానున్న విజయ సంకల్ప బస్సు యాత్రను జయప్రదం చేయాలని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ కోరారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు యాట పెంటయ్య, జక్కుల వెంకటేశ్, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

సన్నాహక సమావేశం

గుండాల: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చేపట్టిన విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని కోరుతూ శనివారం గుండాల మండల కేంద్రంలో బీజేపీ మండల సన్నాహక సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు పడాల శ్రీనివాస్, విజయ్‌రెడ్డి, నర్సింహ, విష్ణు, ముత్యం, సోమయ్య, కాలి శ్రీను, శ్రీకాంత్, ప్రభాస్‌రాజ్, మధు తదితరులు పాల్గొన్నారు.

టెండర్లపై విచారణ



చిన్నమేడారంలో విచారణ చేస్తున్న ఎంపీడీఓ

రాజాపేట: మండలంలోని చిన్నమేడారం సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా నిర్వాహకులు మద్యం, మాంసం, దర్శనం, వివిధ షాపులపై అక్రమంగా టెండర్లు వేసి భక్తులను నిలువు దోపిడీ చేస్తున్నారన్న ఆరోపణలపై కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం అధికారులు విచారణ చేశారు. ఈసందర్భంగా ఎంపీడీఓ దినకర్, కుర్రారం, బూర్గుపల్లి గ్రామాల కార్యదర్శులతో కలిసి నిర్వాహకులను విచారించారు. టెండర్లు వేసిన విషయం వాస్తవమని నిర్వాహకుల ద్వారా తెలియడంతో లిఖితపూర్వకంగా ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని తెలిపారు. టెండర్లు రద్దు చేయాలని కుర్రారం గ్రామానికి చెందిన ఎర్రగుంట రవీందర్ (అనీల్) అధికారులకు తెలియజేశారు. ఎంపీడీఓ దినకర్ నిర్వాహకులతో మాట్లాడుతూ జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, టెండర్ల ప్రక్రియను పూర్తిగా తొలగించి భక్తులపై భారం లేకుండా చూడాలని సూచించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు వెంకటేశ్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు టాలెంట్ టెస్ట్

రాజాపేట: జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో రాజాపేట మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో శనివారం మండల సైన్స్ టాలెంట్ టెస్టు నిర్వహించారు. మండలంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 8, 9వ తరగతి విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. ప్రథమ బహుమతి రాజాపేట ఉన్నత పాఠశాకు చెందిన 8వ విద్యార్థి కొన్నె రుషిత, బేగంపేట ఉన్నత పాఠశాలకు చెందిన 9వ విద్యార్థి నల్ల శ్రావణిలు గెలుపొందారు. కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు దుదుక జానయ్య, బాశెట్టి విష్ణు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

తుర్కపల్లి: తుర్కపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు శనివారం సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. మోడల్ స్కూల్‌కు చెందిన రోహిత్‌కు ప్రథమ స్థానం, వీరారెడ్డిపల్లి జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలకు చెందిన బాలుకు ద్వితీయ బహుమతి గెలుపొందినట్లు ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ తెలిపారు. వీరు జిల్లా స్థాయిలో పాల్గొంటారని చెప్పారు. కార్యక్రమంలో టాలెంట్ టెస్ట్ మండల ఇన్‌చార్జ్ భిక్షమయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం



కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభిస్తున్న వైస్ ఎంపీపీ

చౌటుప్పల్ : పాఠశాల దశ నుంచే విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం అవసరమని వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య అన్నారు. చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెం గ్రామంలోని మైనార్టీ బాలుర గురుకులంలో లింగోజిగూడెం గ్రామంలోని దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో రూ.7.32లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. విద్యాభివృద్ధికి దివీస్ పరిశ్రమ అందిస్తున్న సహకారం అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో సింగిల్‌విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య, ప్రిన్సిపాల్ బాలకృష్ణ, దివీస్ ప్రతినిధులు వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



భువనగిరిలో కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి

భువనగిరి: మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను శనివారం భువనగిరి పట్టణంలోని బాబు జగ్జీవన్‌రావ్ చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. అనంతరం జిల్లా కేంద్ర ఆస్పత్రిలో రోగులకు పండ్లు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ జడల అమరేందర్, రైతు సమన్వయ సమితి మాజీ జిల్లా కన్వీనర్ కోల్పుల అమరేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, పట్టణ, మండల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఏవీ కిరణ్‌కుమార్, జనగాం పాండు, రచ్చ శ్రీనివాస్‌రెడ్డివైస్ ఎంపీపీ సంజీవరెడ్డి, కౌన్సిలర్ గోమారి సుధాకర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో నిర్వహించిన కేసీఆర్ జన్మదిన వేడుకల్లో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, ఎంపీటీసీ యాస కవిత, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి: కేసీఆర్ జన్మదినం సందర్భంగా ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి భూదాన్‌పోచంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్, మున్సిపల్ వైస్‌చైర్మన్ బాత్క లింగస్వామి, పీఏసీఎస్ చైర్మన్ భూపాల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల, పట్టణ శాఖ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

మోటకొండూర్: మోటకొండూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పైళ్ల ఇందిర, జెడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు బొట్ల యాదయ్య పాల్గొన్నారు.

ఆలేరురూరల్: ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక డబుల్ బెడ్రూం ఇళ్ల వద్ద డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేషం, మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య పాల్గొన్నారు.

గుండాల: గుండాలలో శనివారం కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతి, పార్టీ మండల అధ్యక్షులు ఎండీ ఖలీల్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: కేసీఆర్ జన్మదినం సందర్భంగా యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో ఆ పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య, పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, జెడ్పీటీసీ తోటకూరి అనురాధ ఆధ్వర్యంలో ఆలయ ముఖ మండపంలోని సువర్ణ పుష్పార్చన మూర్తుల చెంత కేసీఆర్ పేరుతో అష్టోత్తర పూజలు చేశారు.

చౌటుప్పల్: కేసీఆర్ జన్మదినం సందర్భంగా చౌటుప్పల్ ప్రభుత్వాస్పత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యుడు పెద్దిటి బుచ్చిరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు గిర్కటి నిరంజన్, బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు డిల్లీ మాధవరెడ్డి పాల్గొన్నారు.

మోత్కూరు: మోత్కూరులో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో బీఆర్‌ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు రమేష్, కళ్యాణ్‌చక్రవర్తి, మాజీ మార్కెట్ చైర్మన్‌లు తీపిరెడ్డి మేఘారెడ్డి, కె.యాకూబ్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు: కేసీఆర్ జన్మదినం సందర్భంగా అడ్డగూడూరులోని అంబేద్కర్ చౌరస్తాలో సింగిల్ విండో చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్ కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.

రాజాపేట: రాజాపేటలో కేసీఆర్ జన్మదినం సందర్భంగా బీఆర్‌ఎస్ నాయకులు రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు.

యాదగిరిగుట్ట రూరల్: యాదగిరిగుట్టలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.

రామన్నపేట: రామన్నపేట ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం, మండల ప్రధాన కార్యదర్శి పోచబోయిన మల్లేశం, మార్కెట్ వైస్ చైర్మన్ కమ్మంపాటి శ్రీనివాస్‌గౌడ్, ఎంపీటీసీ గొరిగె నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ: వలిగొండలో నిర్వహించిన కేసీఆర్ జన్మదిన వేడుకల్లో తుమ్మల వెంకట్ రెడ్డి, పనుమటి మమతా నరేందర్ రెడ్డి, సురకంటి వెంకట్ రెడ్డి, మొగుళ్ళ శ్రీనివాస్, డేగల పాండరి, అయిటిపాముల సత్యనారాయణ పాల్గొన్నారు.

భువనగిరి రూరల్: కేసీఆర్ జన్మదినం సందర్భంగా భువనగిరి మండలం రాయగిరి జెడ్పీ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు తుంగతుర్తి సంతోష్, ఆసీఫ్, మంచాల అనీల్, ఉపాధ్యాయులు పోరెడ్డి రంగయ్య తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా గూడూరు గ్రామంలోని పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రంలో బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పాశం మహేష్ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు.

కేసీఆర్‌ను కలిసిన నాయకులు



కేసీఆర్‌ను సన్మానిస్తున్న నాయకులు

యాదగిరిగుట్ట, రామన్నపేట : మాజీ సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా యాదగిరిగుట్ట పట్టణ, మండల నాయకులు శనివారం ఎర్రవెల్లిలోని ఆయన ఫామ్‌హౌజ్‌లో కలిశారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరిలు యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి లడ్డూ ప్రసాదం కేసీఆర్‌కు అందజేసి, సన్మానించారు. వారి వెంట బీఆర్‌ఎస్ నాయకులు సయ్యద్ బాబా, పులిగిల్ల గిరి, జానీ తదితరులున్నారు. అదేవిధంగా రామన్నపేట మండలం శోభనాద్రిపురం గ్రామానికి చెందిన టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కాల్వ శ్రవన్‌కుమార్ కేసీఆర్‌ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

కంప్యూటర్ బహూకరణ

తుర్కపల్లి: మండలంలోని ఇబ్రహీంపూర్ ప్రాథమికోన్నత పాఠశాలకు నవజీవన సేవా సంస్థ ఆధ్వర్యంలో సంస్థ అధ్యక్షుడు రాపోల్ రాజిరెడ్డి, లక్ష్మి దంపతులు శనివారం కంప్యూటర్ బహూకరించారు.

ప్రమాద బీమా చెక్కు అందజేత

అడ్డగూడూరు: ఇటీవల మండల పరిధిలోని బొడ్డుగూడెం గ్రామ శివారులో ఆర్టీసీ బస్సు బోల్తా పడిన ఘటనలో చిన్నపడిశాల గ్రామానికి చెందిన చుక్క యాకమ్మ మృతి చెందింది. ఆమెకు బీఆర్‌ఎస్ పార్టీ సభ్యత్వం ఉండటంతో మంజూరైన రూ.2లక్షల ప్రమాద బీమా చెక్కును భర్త పాపయ్యకు శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ అందజేశారు.

చెక్కు అందజేత

మోత్కూరు: మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని రాజన్నగూడెం గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు సూదగాని లక్ష్మయ్య గౌడ్ ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందాడు. దహన సంస్కారాల నిమిత్తం టాడి కార్పొరేషన్ నుంచి మంజూరైన రూ.25 వేల చెక్కును కార్మికుడి భార్య యాదమ్మకు జిల్లా బీసీ సంక్షేమ అధికారి పి.యాదయ్య శనివారం అందజేశారు. ఆయన వెంట కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బలగాని జయరాములు, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొల్కపురి శ్రీకాంత్ గౌడ్ తదితరులున్నారు.

సంక్షిప్త సమాచారం

కల్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

చౌటుప్పల్: పట్టణ కేంద్రంలోని శ్రీబాలాజీ రామకృష్ణ దేవాలయ కమిటీ సమావేశం శనివారం అధ్యక్షుడు సుర్కంటి మహేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా వచ్చే నెల 17, 18, 19 తేదీల్లో వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించాలని తీర్మానించారు. అనంతరం కల్యాణ ఆహ్వానపత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, పాశం సంజయ్‌బాబు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపన కరపత్రాల విడుదల

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన ఏనుగు సురేందర్‌రెడ్డి–సునందిని నిర్మించిన శ్రీకనకదుర్గమ్మ దేవాలయంలో అమ్మవారి విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవాలు ఈ నెల 20 నుంచి 22వరకు నిర్వహించనున్నారు. ఈమేరకు శనివారం స్థానికంగా ఆలయ మహోత్సవ కరపత్రాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో స్వపరిపాలన దినోత్సవం

సాక్షి నెట్‌వర్క్ : భువనగిరి పట్టణంలోని దేదీప్య హైస్కూల్, ఖదీమ్ జామియా ఇస్లామీయ అరేబియా జలీల్‌పుర పాఠశాల, రామన్నపేట మండల కేంద్రంలోని కృష్ణవేణి హైస్కూల్, భూదాన్‌పోచంపల్లి పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, రాజాపేట మండలంలోని నెమిల ఉన్నత పాఠశాల, తుర్కపల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, భువనగిరి మండలంలోని బొల్లెపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో శనివారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి, తోటి విద్యార్థులకు బోధన చేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.



భువనగిరి: ఉపాధ్యాయుల వేషధారణలో విద్యార్థులు



భువనగిరిటౌన్: స్వపరిపాలన దినోత్సవంలో విద్యార్థులు



భువనగిరి రూరల్: బొల్లెపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఉపాధ్యాయులతో విద్యార్థులు



భూదాన్‌పోచంపల్లి: జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో..



రాజాపేట: నెమిల ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం



తుర్కపల్లి: ఉపాధ్యాయులతో విద్యార్థులు